01ATP12F_01ATP12F.qxd 12-02-2025 PM 11:19 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 13 ఫిబ్రవరి 2025 పేజీలు : 04


# పర్యాటక రంగానికి చేయూత అందించండి

- కేంద్ర పర్యాటక శాఖ మంత్రి షేకావత్‌తో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి

**సోమందేపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

అపార వనరులు కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగానికి ప్రోత్సాహం కల్పించి విరివిగా నిధులు మంజూరు చేయాల్సిన ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను ఆయన ఛాంబర్ లో కలిసి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి బుధవారం కోరడం జరిగింది. సత్యసాయిజిల్లాలో ఉన్న, శిల్ప చిత్రకళ లేపాక్షి మరియు రాయలవారు ఏలిన రెండవ రాజధాని పెనుగొండ, కదిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి, పట్టుచీరలకు నిలయం ధర్మవరం, విదేశీ పక్షుల విడిది వీరాపురం, నిమ్మలకుంట తోలుబొమ్మలు, కటారుపల్లి యోగివేమన సమాధి, గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు తిమ్మమ్మ మర్రిమాను వంటి పర్యాటక ప్రదేశాల గురించి కేంద్ర మంత్రికి వివరించి పర్యాటక రంగానికి కావాల్సిన నిధులను కేటాయించాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రికి ప్రతిపాదనలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు కూడా సానుకూలంగా స్పందిస్తూ పర్యాటక రంగానికి మరింత చేయు తా అందిస్తామని, నిధుల కేటాయింపు పై కేంద్ర క్యాబినెట్లో చర్చిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయమై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఏపీ ప్రజల తరఫున సర్వదా రుణపడి ఉంటామని, భవిష్యత్తులో ఏపీ అగ్రస్థానంలో నిలబడేలా కృషి చేస్తామని ఎంపీ పార్థసారథి పేర్కొన్నారు.

# బ్రహ్మాండంగా బ్రహ్మాండనాయకుని బ్రహ్మరథోత్సవం

- భారీగా తరలివచ్చిన భక్తజనం



బ్రహ్మరథోత్సవం దృశ్యం



భారీగా తరలివచ్చిన భక్తజనం



వేడుకల్లో భగీరథి నవీన్

**హిందూపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు హిందూపురం శ్రీ పేట వెంకటరమణ స్వామి బ్రహ్మరథోత్సవం వేడుకలు బుధవారం బ్రహ్మాండంగా జరిగాయి. హిందూపురం పరిసర ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన శ్రీవారి ఆలయంలో ఏడు రోజులపాటు విశేష వాహన సేవలపై దర్శనమిచ్చిన దేవదేవుడు రథోత్సవం సందర్భంగా ప్రత్యేక హోమాలు, విశేష పుష్పాలంకరణ చేశారు. సువర్ణ రత్న మణిమయ కిరీట అలంకరణలో వెంకటరమణుడు భక్తులకు దర్శనం ఇచ్చాడు. సంప్రదాయం ప్రకారం కొల్హాపురం మహాలక్ష్మి ఆలయం నుంచి అమ్మవారు ఇక్కడికి రాగానే శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారు ఉత్సవ విగ్రహాలను గోవింద నామస్మరణ చేస్తూ భక్తులు రథంపై అధిష్టింపజేశారు. తదుపరి మధ్యాహ్నం రెండు గంటల తర్వాత గోవింద నామస్మరణ చేస్తూ భక్తులు రథాన్ని ముందుకు లాగారు. తదుపరి సాయంకాలం 6 గంటల సమయంలో ఆలయం వద్ద నుంచి గాంధీ చౌక్ వరకు తిరిగి మరల ఆలయం వరకు రథాన్ని భక్తిశ్రద్ధలమధ్య లాగారు. భగీరథి టెక్స్టైల్స్ నవీన్ బ్రహ్మరథోత్సవం సంబంధించి తన సొంత వ్యయంతో భారీ ఏర్పాట్లు చేసి సక్సెస్ అయ్యారు. ఏడాది రథం పునర్నిర్మాణానికి నవీన్ సొంతంగా రూ. 3.80 లక్షల విరాళంగా అందజేశారు. ఇటీవలే వైకుంఠ ఏకాదశి వైభవంగా నిర్వహించిన నవీన్ తాజాగా రథోత్సవ వేడుకలను కూడా అంతే స్థాయిలో అందరి సహకారంతో నిర్వహించి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈసారి రథోత్సవానికి వేలాదిమంది తరలి రావడంతో మెయిన్ బజార్ గాంధీ సర్కిల్ మొదలగు ప్రధాన రహదారులు క్రిక్కిరిసి పోయాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

# రాయలసీమను రతనాల సీమగా మార్చడమే చంద్రబాబు లక్ష్యం

- గొల్లపల్లి రిజర్వాయర్ లో జలహారతి ఇచ్చిన మంత్రి - అర్హులందరికీ ఇళ్లు మంత్రి సవిత

**పెనుకొండ జనవరి 12 ప్రభాత వార్త**

రాయలసీమను రతనాల సీమగా మార్చడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, రస బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలి శాఖ మంత్రి సవిత అన్నారు బుధవారం మండలంలోని గొల్లపల్లి రిజర్వాయర్లు కృష్ణమ్మకు కృష్ణమ్మకు జల హారతి ఇచ్చిన తదనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. గొల్లపల్ల రిజర్వాయర్ ద్వారా 265 చెరువులకు నీరు అందిస్తామన్నారు. చెరువులకు నీళ్లు నింపడానికి గొల్లపల్లి రిజర్వాయర్ గేట్లు ఎత్తి నీటిని చెరువులకు విడుదల చేశారు తెలుగుదేశం ప్రభుత్వాల హయాంలోనే రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు అభివృద్ధి చెందాయన్నారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం విభజిత ఆంధ్రప్రదేశ్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆర్థిక ఇబ్బందులు గురించి పట్టించుకోకుండా, గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేశారన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో సాగు, తాగునీటి కష్టాలు తప్పాయన్నారు. ఈ ప్రాజెక్టు కారణంగానే కియా, దాని అనుబంధ పరిశ్రమలు ఏర్పాటయ్యాయన్నారు. హంద్రీనీవా జలస్రవంతి పథకం కింద కుప్పంలోని చివరి ఎకరాకు కూడా సాగునీరందిస్తామన్నారు. రాయలసీమను రతనాల సీమగా, సస్యశ్యామంగా మార్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. హంద్రీ నీవా పనులు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 80 శాతం మేర పూర్తయ్యాయన్నారు. తరవాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో, హంద్రీ నీవా పనులు నిలిచిపోయాయన్నారు. మరోసారి సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంతో హంద్రీనీవా పనులు ప్రారంభమయ్యాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తోందని మంత్రి సవిత తెలిపారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, ఉచిత ఇసుక, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు పాలనపై ప్రజల్లో పూర్తి సంతృప్తి వ్యక్తంచేస్తున్నారన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్లు నిర్మాణాలు చేపట్టి ఇస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఇళ్ల స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలంతో ఇంటి నిర్మాణానికి ఆర్థిక చేయూత అందిస్తామన్నారు. పట్టణాల్లో ఉన్న వారికి 2 సెంట్లు, గ్రామాల్లో పేదలకు 3 సెంట్లు స్థలం ఇస్తామన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే సీఎం చంద్రబాబు ధ్యేయమని మంత్రి సవిత తెలిపారు.



కృష్ణమ్మకు జల హారతిస్తున్న మంత్రి సవిత



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి సవిత

కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్ తెలుగుదేశం నాయకులు శ్రీరామ్ యాదవ్ కేశవయ్య లక్ష్మీనారాయణ రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు

-సీఎం నారా చంద్రబాబునాయుడుతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ



అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు కొనసాగుతోంది. బుధవారం రాష్ట్ర రాజధాని అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థికశాఖ ఉన్నతాధికారులు సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటికే వివిధ శాఖల మంత్రులతో ప్రీ-బడ్జెటరీ సమావేశాలు నిర్వహిస్తున్న ఆర్థిక మంత్రి తాజాగా ముఖ్యమంత్రిలో సమావేశమై బడ్జెట్ రూపకల్పనలో చేపడుతోన్న విధానాన్ని వివరించారు. ఎక్సైజ్, మైనింగ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో ప్రీ-బడ్జెటరీ సమావేశాలు ముగిశాయని మంత్రి సీఎంకు వివరించారు. కేంద్ర పథకాలతో లింక్ అయ్యేలా వివిధ పథకాలకు బడ్జెట్ కేటాయింపులు జరిపేలా కసరత్తు చేస్తున్నట్లు మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలకు బడ్జెట్ కేటాయింపుల్లో లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నట్లు, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పూర్తిస్థాయిలో ప్రవేశ పెడుతున్న తొలి బడ్జెట్ కావడంతో కూటమి ఇమేజ్ పెంచేలా బడ్జెట్ రూపకల్పన చేస్తున్నట్లు మంత్రి పయ్యావుల కేశవ్ సీఎం వివరించారు.

# గోవింద..నామ స్మరణతో మారుమ్రోగిన బుక్కరాయసముద్రం

- అంగరంగ వైభవంగా శ్రీ కొండమీదరాయుని రథోత్సవం - దేవరకొండ పై మొదటిసారి వెలిగిన దీపోత్సవం





సూర్యప్రభావాహనం పై ఊరేగుతున్న కొండమీదరాయుడు, దేవరకొండపై దీపోత్సవం

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

భక్తుల కోరికలను తీర్చు కల్పతరువుగా అనాథ రక్షకుడుగా ఆర్తత్రాణ పరాయణుడుగా వెలసిన స్వామియే శ్రీ కొండమీదవెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన మాఘశుద్ధ పౌర్ణమి బుదవారం రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగ బుక్కరాయసముద్రం గోవింద నామ స్మరణతో మారుమ్రోగింది. పౌర్ణమి రోజున తెల్లవారు ఝామున శ్రీ వెంకటరమణ సతీసమేతంగా కళ్యాణోత్సవాన్ని పద్మావతి పుట్టింటి వారైనా పద్మశాలి సంఘం సమక్షంలో నిర్వహించారు. అనంతరం రథోత్సవం ముందు వేద పండితులు స్వామివారికి గణపతిపూజ, యజ్ఞం, హోమగుండపూజ, పూర్ణాహుతి నిర్వహించారు. యజ్ఞాంతమున బలిహరణ నైవేద్యాన్ని రథంచుటూ ఉండే బొమ్మలకు నివేదించారు. యజ్ఞభస్మాన్ని ఘృతంతో కలిపి రక్షను ప్రజలు భక్తిప్రపత్తులతో నుదుట పెంట్టుకున్నారు. అనంతరం సూర్యప్రభవానం పై కొండమీద రాయుడు ఉత్సవ విగ్రహాలను రథంవద్దకు తీసుకొచ్చారు. వారిని రథం పై ఉంచి పూజలు నిర్వహించి రథాన్ని ఆంజనేయస్వామి దేవాలయం వరకు లాగి సాయింత్రం అక్కడనుండి బ్రహ్మణవీదివరకు లాగి రథాన్ని యదాస్థితికి తీసుకొచ్చారు. సాయింత్రం దేవరకొండ పై అరుణాచలం తరహాలో జ్యోతిని వెలిగించారు. జ్యోతి దర్శనం కొరకు వేలాది మంది భక్తులు దేవరకొండ పైకిచేరుకొని జ్యోతి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ తోపాటు వారి కుటుంబ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు. కొండమీద రాయుడు రథోత్సవం సందర్భంగ ఆత్మకూరు మండలం పాపంపల్లి గ్రామ వాస్తవ్యులు పి.జయమ్మ పి.బ్రహ్మానందరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వారి కుమారుడు అసిస్టెంట్ డ్రగ్గ్ఇన్‌స్పెక్టర్ రమేష్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మెడికల్ షాఫ్ నిర్వహకులు, మూర్తి, శ్రీధర్, ప్రకాష్‌రెడ్డి, అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

# కలిసికట్టుగా క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తాం

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత - ప్రజల పక్షాన పవన్‌కళ్యాణ్ నిలబడాలి : సాకే శైలజానాథ్

- శైలజానాథ్‌కు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు అనంత



శైలజానాథ్‌కు ఘన స్వాగతం పలుకుతున్న పార్టీ నేతలు

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

జిల్లాలోని పార్టీ నేతలు, పార్టీ శ్రేణులు కలిసి పని చేసి క్షేత్రస్థాయి నుంచి వైఎస్ఆర్‌సిపిని బలోపేతం చేస్తామని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఇటీవల వైసిపిలో చేరిన మాజీ మంత్రి సాకే శైలజానాథ్ తొలిసిరిగా బుధవారం జిల్లా వైసిపి కార్యాలయానికి విచ్చేశారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు హాజరై తరలి వచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైసీపీ కార్యాలయంలో తొలుత దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపిలోకి విచ్చేసిన శైలజానాథ్‌కు జిల్లా పార్టీ తరుపున స్వాగతం పలుకుతున్నామన్నారు. 9 నెలల కూటమి పాలనలో పరిపాలనతోపాటు హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. వైఎస్ఆర్‌సిపి స్థాపించినదే దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సిద్ధాంతాలు, ఆశయాలను కొనసాగించడానికేనని, అధికారం కోసం కాదన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసమే వైసిపి పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడటంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ ప్రశ్నించే వారిని అణచివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. వైసిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని భావించి నేడు శైలజానాథ్ పార్టీలో చేరారని, అనేక మంది పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని, కలిసి వచ్చే వారితో పార్టీని బలోపేతం చేస్తామని, పార్టీలో నేతల మధ్య అభిప్రాయ బేధాలు లేవని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను టిడిపి స్వార్థ ప్రయోజనాల కోసం కేంద్రం వద్ద తాకట్టు పెట్టిందని ఆయన విమర్శించారు. 2014లో ప్యాకేజీ కోసం స్పెషల్ స్టేషన్‌ను వదులు కున్నారని, నేడు రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ఎత్తు తగ్గింపు ప్రయత్నం చేస్తున్న అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదన్నారు. ప్రజల పక్షాన కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై నిరంతరం పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి సత్య దూరమైన హామీలను ఇచ్చి గద్దెనెక్కగానే హామీలను విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్‌డిఏను ఎదుర్కోవడానికి వైఎస్ఆర్‌సిపి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని భావించి తాను వైసిపిలో చేరడం జరిగిందన్నారు. రాజకీయం, ప్రజా సంక్షేమం కోసం పని చేయాలి తప్పా కక్ష సాధింపు కోసం కాదని నేడు, కూటమి ప్రభుత్వం కక్షసాధింపునకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. సూపర్‌సిక్స్ అమలు చేస్తారని కూటమి ప్రభుత్వానికి అధికారం ఇస్తే నేడు డబ్బులు లేవంటున్నారని, హామీలు ఇచ్చినప్పుడు ఆలోచన చేయలేదా చంద్రబాబు అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో వైసిపి ప్రభుత్వంలో రూ.12 లక్షల కో ట్లు అప్పులు చేశ్శారని, చంద్రబాబు ప్రచారంచేశారని, తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీ సమావేశాల్లో రూ.7 లక్షల కోట్లు రాష్ట్ర అప్పులు ఉన్నాయని ప్రకటించారని, మిగిలిన రూ.5 లక్షల కోట్లతో హామీలు అమలు చేయవచ్చుకదా అని ఆయన ప్రశ్నించారు. ప్రచారాలకు ఖర్చులు చేస్తున్నారని విమర్శించారు. హామీల వైఫల్యాలపై క్షమాపణలు వద్దని పాలకులుగా హామీలు అమలు చేయాలని ఆయన సూచించారు. అన్ని రంగాల్లో రాష్ట్ర కూటమి పాలనలో రాష్ట్రం వెనుకబడి పోతోందని విమర్శించారు. దొడ్డిదారిన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మెడికల్ క ళాశాలలు ఉంటే పేద విద్యార్థులకు సీట్లు లభిస్తాయని పేదలకు వైద్యం అందుతుందని అయితే కళాశాలలు వద్దు సీట్లు వద్దని లేఖ రాసిన ఏకైక నేత చంద్రబాబు అని విమర్శించారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌కు అప్పగించే ప్రయత్నం అడ్డుకుంటామన్నారు. కూటమిలో భాగమైన పవన్ కళ్యాణ్ హామీల అమలుకు ప్రజల పక్షాన నిలబడాలని ఆయన సూచించారు. ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. ఇచ్చిన మాటలు నిలుపుకుని విలువలు, విశ్వసనీయతకు మారుపేరుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. హామీల అమలులో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కూటమి అరాచకాలపై నిత్యం పోరాటాలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అయితేనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎంపి కళ్యాణదుర్గం సమన్వయ కర్త తలారి రంగయ్య, శింగనమల నియోజకవర్గ సమన్వయ కర్త వీరాంజినేయులుతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# అనంత జిల్లాలో ఉద్యానవన పంటలను సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



ఏపి అగ్రికల్చర్ ఆఫీసర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో ఉద్యానపంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ, అనుబంధశాఖలకు సంబంధించి ప్రైమరీ సెక్టార్‌పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కనీస మద్దతు ధరతో కంది పంటను ఎటువంటి సమస్యలు లేకుండా కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జొన్న, పప్పుశనగ, వేరుశనగ పంటలను కనీస మద్దతు ధరతో కొనుగోలు కొరకు అనుమతి తీసుకోవాలని సూచించారు. భూసార పరీక్షలు చేసినటువంటి ఫలితాలను తెలియచేసే సాయిల్ హెల్త్ కార్డులను వ్యవసాయ, అనుబంధశాఖల కార్యక్రమంలో రైతులకు అందచేసి ఎరువుల వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో కౌలు రైతులను గుర్తించి కౌలుదారున్ని హక్కు పత్రం ఇచ్చి వారికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతపురం జిల్లా ఉద్యానవన పంటల సాగుకు అనుకూలమైనది కావునా నీటి వసతి కలిగినటువంటి రైతులకు ఉద్యానపంటలు సాగు చేసే విధంగా చూడాలన్నారు. అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమంలో ఎంఒయులు చేసినటువంటి కంపెనీ ఆ కార్యక్రమంలో పాల్గొన్న కంపెనీలతో మాట్లాడి జిల్లాలో వారి యొక్క కార్యక్రమాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిఎం అప్లికేషన్ ద్వారా పంటల మార్కెట్ ధరలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తక్కువ ధర వున్నప్పుడు కనీస మద్దతు ధరతో పంటలు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్థకశాఖలో అమలవుతున్న అన్ని రకాల పథకాలను పాడి రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖలు కలిసి ప్రతి రైతులను రిజిస్ట్రేషన్ చేసి వారికి ప్రత్యేక సంఖ్యను కేటాయించడం జరిగిందని తద్వారా భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయాధికారి జిల్లా కలెక్టర్‌కు తెలియచేశారు. అనంతరం ఉద్యానశాఖ 2025 డైరీని, ప్లాంట్ డాక్టర్స్ డైరీ 2025ను, ఏపి అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఫిషరీస్ డిడి శ్రీనివాస్‌నాయక్, డిసిఒ అరుణకుమారి, ఏపి మార్క్‌ఫెడ్ పెన్నేశ్వరి, ఆత్మ పిడి మద్దిలేటి, సిరికల్చర్, పశుసంవర్థకశాఖ, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 12-02-2025 PM 10:18 Page 1



## ప్రమాద హెచ్చరిక బోర్డులను సరిచేయండి

**కళ్యాణదుర్గం రూరల్ జనవరి 12 ప్రభాతవార్త**



నిరుఉపయోగంగా పడి ఉన్న ప్రమాద హెచ్చరిక బోర్డులు

పట్టణ సమీపంలోని అనంతపురం నుండి రాయదుర్గం వెళ్లే బైపాస్ రోడ్డు ప్రక్కన ప్రమాద హెచ్చరికలను సూచించే బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. అయితే అవి కొద్ది రోజులుగా తుప్పు పట్టి నేల మీద పడిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బెలుగుప్పకు వెళ్ళుప్రధాన రహదారి నాగల కట్ట వద్ద కళ్యాణ దుర్గం పట్టణంలోకి, బెలుగుప్ప కు వెళ్ళు గుర్తులను సూచించే బోర్డులు కూడా క్రింద పడిపోయాయి. గుర్తులను సూచించు బోర్డులు కింద పడిపోవడం తో వాహనదారులు ఎలా వెళ్లాలో గుర్తులు సూచించేబోర్డులులేక తికమకపడుతున్నారు. బైపాస్‌లో రోడ్డు ప్రమాదాలను నిత్య కృత్యమయ్యాయి. వాటిని నివారించాలంటే ప్రమాద హెచ్చరిక బోర్డులను తిరిగి ఏర్పాటు చేయాలని వాహనదారులు వాపోతున్నారు.

## ఘనంగా శివాజీ వర్ధంతి

**కంబదూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

దివంగత మాజీ మంత్రి లక్ష్మీదేవమ్మ కుమారుడు మాజీ పిసిసీ ప్రధాన కార్యదర్శి కె.వి శివాజీ వర్ధంతిని కంబదూరు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు స్థానిక నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ రాజకీయంగా శివాజీ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్. శివాజీ భార్య వైసిపీ మహిళ నాయకురాలు చందన శివాజీ , వైసిపి నాయకులు గంగాధర, రామస్వామి, మల్లికార్జున ,మల్లేష్, రాజు, చెన్నకేశవులు,జయన్న, దినకర్, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పమ్మ మృతదేహానికి నివాళులర్పించిన కన్వీనర్ శ్రీరాములు

**బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



నివాళులర్పిస్తున్న కన్వీనర్ దృశ్యం

మండలంలోని భైరసముద్రం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రాయప్ప గారి హనుమంత భార్య కాన్పు కాకపోవడంతో మంగళవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి ఆదేశాల మేరకు భైరసముద్రం గ్రామానికి వెళ్లి రాయప్ప గారి తిప్పమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించిన బ్రహ్మసముద్రం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు పాలబండ్లశ్రీరాములు అనంతరం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని కుటుంబ సభ్యులను ఓదార్చాడు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లింగన్న, మాజీ ఎంపీపీ మంజుల వన్నూరుస్వామి టిడిపి గ్రామకమిటీ అధ్యక్షుడు ఈశ్వరప్ప,బోయ లక్ష్మన్న, ఆయకట్టు ప్రెసిడెంట్ బోయ వెంకటేశులు బూత్ కన్వీనర్లు కుమార్, సిద్ధప్ప,తెలుగుదేశం పార్టీ, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

**డి.హిరేహాళ్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**



సంఘటణా స్థలంలో మృతి చెందిన వినోద్

మండలంలోని హొసగుడ్డం గ్రామ సమీపంలో మండప్ప వంక వద్ద బుధవారం రాయదుర్గం-బళ్ళారి ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు గాయాలతో బయటపడ్డారు. డి.హిరేహాళ్ ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు బుధవారం రాత్రి 7 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు ఆయన తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బళ్ళారి సమీపాన బండెట్టి ప్రాంతానికి చెందిన వినోద్, ఉమేష్‌లు మోటార్‌సైకిల్ మీదుగా బళ్ళారికి వెళుతుండగా, బళ్ళారి వైపు నుండి రాయదుర్గం వైపు వెళ్తున్న లగేజ్ ఆటో ముంద టైరు పంచర్ కావడంతో ముందర వెళుతున్న ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీ కొట్టడంతో వినోద్ (35) అక్కడిక్కడే మృతి చెందగా వెనక కూర్చున్న ఉమేష్‌కి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దరఱ్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పేర్కొన్నారు.

## జెఇఇ పరీక్షల్లో సత్తా చాటిన గుత్తి విద్యార్థి

**గుత్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



జెఇఇలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి

గుత్తి పట్టణం కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు గుత్తి రఘురాం కుమారుడు వెంకటరాజా నందకిషోర్ జెఇఇ మెయిన్స్‌లో రెండు రోజుల క్రితం ప్రకటించిన ఫలితాల్లో 99.65 శాతం సాధించి గుత్తి పట్టణానికి వన్నెతెచ్చారు. ఈ విద్యార్థి జాతీయస్థాయి ఫుట్‌బాల్ విద్యార్థి. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జాతీయ స్థాయి అండర్-19 ఫుట్‌బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు నాయకత్వం వహించారు. ఫుట్‌బాల్ గేమ్స్ అంటే మక్కువ వున్న ఇతను ఆర్డీటి సంస్థ నిర్వహిస్తున్న ఫుట్‌బాల్ అకాడమీకి ఎంపికై హైస్కూల్ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం చేశాడు. ఈ విద్యార్థి గేమ్స్‌లో జాతీయస్థాయి వరకు వెళ్లి క్రీడలతో పాటు విద్యా వికాసం కలిగి మంచి ఉత్తీర్ణత సాధించినందుకు పుర ప్రజలు,కోట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి కూడా స్పోర్ట్స్‌లో ఎక్కువ ఆసక్తి కనబరిచి విద్యాపరంగా కూడా విద్యార్థులు ముందుంటే మంచి భవిష్యత్తు వుంటుందని ఈ సందర్భంగా పలువురు తెలియచేశారు.

## శతాధిక వృద్ధుడు మృతి

**గుత్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో నివాసం వుండే కోమలి శక్రూసాహెబ్ (103) అనే శతాధిక వృద్ధుడు బుధవారం మృతి చెందారు. ఆయన గృహ నిర్మాణ కార్మికునిగా పనిచేసేవారు. ఆయనకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు వున్నారు. ఆయనకు మనవళ్లు, మనవరాళ్లు, మునివనవళ్లు, మునిమనవరాళ్లు పదుల సంఖ్యలో వున్నారు.

శతాధిక వృద్ధులు శక్రుసాబ్ (ఫైల్‌ఫోటో)

## వైభవంగావిప్రమలై లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవం..

**గోవింద నామంతో మార్మోగిన విప్రమలై కొండలు..**

**భారీగా తరలివచ్చిన భక్తజనం..**





ప్రత్యేక అలంకరణలో మూలవిరాట్ నరసింహస్వామి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాల్వ భరత్ తదితరులు

**రాయదుర్గం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి 29వ బ్రహ్మరథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ, ఆలయగా కమిటీ గౌరవ అధ్యక్షులు ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యం స్వామి వేద పండితులు హరిప్రసాద్ వేతృత్వంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ఉదయం సుప్రభాత సేవ,



అశేష జనవాహిని మధ్య బ్రహ్మరథోత్సవం దృశ్యం

పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, నైవేద్యపూజలు నిర్వహించారు. అనంతరం మడుగు తేరు కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ మూర్తి స్వామి నేతృత్వంలో రతాంగ హోమం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కాలవ భరత్, మండల కన్వీనర్ హనుమంతు, సదాశివరెడ్డి, బళ్ళారి ఆనందప్ప కుమారులు మడుగుతేరును అశేష జనవాహిని మధ్య రథాన్ని ముందుకు కదిలించారు, వేద పండితుల మంత్రోచ్చారణతో భక్తులు గోవింద నామంతో మేళతాళలతొ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కణేకల్‌మండలం గనిగర గ్రామం ప్రజలు మూడు రోజులు అన్నదానం కొరకు విరాళంగా అందించారు, ఆర్ఎంపీ వైద్యులు లోకేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, ఓబులేసు, మురళి రాయదుర్గం నుండి ఆలయం వరకు భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. బ్రహ్మరథోత్సవంలో భాగంగా రాయదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ జయనాయక్, ముగ్గురు ఎస్సైలు, ఏఎస్సైలు, పోలీస్ సిబ్బందితో ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధర్మారెడ్డి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కోశాధికారి జి.ఎం.నరసింహులు, అకౌంటెంట్ వెంకటేశులు, ఉపకోశాధికారి ఎస్సారెస్ సత్యనారాయణ, కార్యదర్శి గురురాఘవేంద్ర ప్రసాద్, ప్రచార కార్యదర్శి కమలాక్షుడు, సభ్యులు గురునాథరెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి, తిమ్మారెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## దైవభక్తితో ముక్తి సాధ్యం.. వాల్మీకీ సంఘం అధ్యక్షులు..

**డి.హిరేహాళ్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**



సత్యనారాయణ స్వామి పూజల్లో పాల్గొన్న వాల్మీకీ సంఘం అధ్యక్షులు.

మానవులకు దైవభక్తితోనే ముక్తి సాధ్యమవుతుందని రాయదుర్గం నియోజకవర్గ వాల్మీకీ సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని టీచర్స్ కాలనీలో డాక్టర్ శ్రీరామ్ రెడ్డి స్వగృహంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి పూజల్లో ఆయన, ఆ సేవా సమితి సభ్యులు, మిత్రులతో కలిసి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. డాక్టర్ దంపతుల ఆహ్వానం మేరకు ఆయన సత్యనారాయణస్వామి పూజల్లో పాల్గొని ప్రతి వ్యక్తికీ దైవభక్తి ఎంతో అవసరమని చెప్పారు. మానవులు చేసే పాపాల పరిహారం కోసం నిర్మలమైన మనసుతో దైవ ప్రార్థన చేసుకొని పూజలు, పారాయణం, దైవ సన్నిధిలో ధ్యానం లాంటివి చేసి ఆ భగవంతుడి ఆశీస్సులతో మోక్షం లభింప చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు, మిత్రులు న్యాయవాధి జి.లోకానంద, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత..

**రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**



పట్టుబడిన మద్యం చూపుతున్న పోలీసులు

కర్ణాటక నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న గుమ్మఘట్ట మండలం కే.పి.దొడ్డి గ్రామానికి చెందిన సోమశేఖర్ అనే వ్యక్తిని బుధవారం పట్టణ సమీపంలోని ఉడేగోళం గ్రామ శివారులో పట్టుకొని అతని వద్ద నుండి కర్ణాటక మద్యం 192 టెట్రాప్యాకెట్లను స్వాధీనం చేసుకొని మద్యం తరలించడానికి ఉపయోగించిన మోటార్‌సైకిల్‌ను సీజ్ చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైన కర్ణాటక నుండి అక్రమంగా మద్యంను తరలించిన, విక్రయించిన అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ పవన్‌కుమార్, టాక్స్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీపేట వెంకటరమణస్వామి సేవలో కరణం రామానందన్

**లేపాక్షి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



శ్రీపేట వెంకటరమణస్వామిని దర్శించుకుంటున్న రామానందన్

హిందూపురం పట్టణంలో వెలసిన కలియుగదైవం శ్రీపేట వెంకటరమణస్వామి బ్రహోత్మవాల సందర్భంగా లేపాక్షి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వెంకటరమణస్వామి బ్రహ్మ రథోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అదేవిధంగా సాయంత్రం జరిగే తిరిగి రథోత్సవం కార్యక్రమంలో కూడా రామానందన్ పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు రథాన్ని పరిశీలించిన చైర్మన్



రథాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

లేపాక్షి వీరభద్రస్వామి ఆలయంలో ఈ నెల 25 నుండి నిర్వహించనున్న శివరాత్రి బ్రహోత్సవాల్లో భాగంగా బుధవారం రథాన్ని ఆలయ చైర్మన్ కరణం రామానందన్ పరిశీలించారు. రథానికి ఏవైనా మరమ్మతులు వున్నాయా అని పరిశీలించారు. మరమ్మతులు వుంటే త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత వ్యక్తులకు సూచించారు. అదేవిధంగా లేపాక్షి ఆలయంలో సంపూర్ణ పరిశుభ్రత పాటించాల్సిన వైనాన్ని దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు.

## కొండూరులో వ్యక్తి ఆత్మహత్య

**లేపాక్షి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



ఆత్మహత్య చేసుకున్న మూర్తి

మండలంలోని కొండూరు గ్రామంలో ఎస్‌సి కాలనీకి చెందిన మూర్తి అనే వ్యక్తి చింతచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ గంగాధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మూర్తి ఇటీవల ఆర్థిక సమస్యలతో సతమతమవుతుండేవాడన్నారు. చివరికి డ్వాక్రా సంఘాలకు కూడా డబ్బులు చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం తనకున్న ద్విచక్రవాహనాన్ని ఫైనాన్స్ కంపెనీ నిర్వాహకులు తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీంతో మనస్థాపానికి గురైన మూర్తి ఎస్‌సి కాలనీలో సమీపంలోని చింతచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రారంభానికి నోచుకోని పౌరసరఫరాశాఖ గిడ్డంగులు

**- రూ.42 లక్షలతో నిర్మించి సంవత్సరాలుగా వదిలేసిన వైనం**

**- మార్కెట్ యార్డులో అద్దె గోదాముల్లో ఎంఎల్ఎస్ పాయింట్ నిర్వహణ**

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల ప్రక్కన నూతనంగా నిర్మించిన పౌరసరఫరాలశాఖ మండల గిడ్డంగుల ముళ్ల పొదల మధ్య వున్న దృశ్యం

పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాల పక్కన నిర్మించిన పౌరసరఫరాలశాఖ మండల గిడ్డంగులు ప్రారంభానికి నోచుకోవడంలేదు. ఒక్కొక్క గిడ్డంగిను 21 లక్షల రూపాయల వ్యయంతో 500 మెట్రిట్ టన్నుల నిలువ సామర్థ్యంతో రెండు గిడ్డంగులను నిర్మించి సంవత్సరాలు గడిచిపోతున్నా వాటిని ప్రారంభించకపోవడం విమర్శలకు తావిస్తోంది. మార్కెట్ యార్డులోని గోదాములను అద్దెకు తీసుకొని ఎంఎల్ఎస్ పాయింట్‌ను నడుపుతున్న పౌరసరఫరాలశాఖ నిర్మాణం పూర్తీ అయి సంవత్సరాలు గడిచిపోయి ప్రారంభానికి ముందే పాడవుతున్న గిడ్డంగులను వినియోగించుకోవడానికి ఎందుకు చర్యలు చేపట్టడంలేదో అర్థంకాని పరిస్థితులు ఇక్కడ నెలకొన్నాయి. కాగా నూతనంగా నిర్మించిన గిడ్డంగులకు ఆనుకొనే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలను సైతం పంపిణీ చేసింది. ఇటీవలి కాలంలో ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతున్నా పౌరసరఫరాలశాఖ అధికారులు మాత్రం గోదాములను వినియోగించుకోవడానికి ముందుకు రాకపోవడం విశేషం.

## కేంద్ర బడ్జెట్‌పై 14 నుండి ప్రచార ఉద్యమం

**గుంతకల్లు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నాయకులు

కేంద్ర బడ్జెట్‌పై ఈ నెల 14 నుండి 20 వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రచార ఉద్యమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీల నాయకులు తెలిపారు. పట్టణంలోని హంపిరెడ్డి భవన్‌లో బుధవారం సిపిఎం, సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసీ, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీల జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బి.శ్రీనివాసులు, బి.సురేష్, గోపీనాథ్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా వుందన్నారు. కార్మికులు, కర్షకులు, పేద, మధ్యతరగతి వర్గాల వారికి వ్యతిరేకంగా వుందన్నారు. వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రధానంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వుందని ఆరోపించారు. ఈ విషయాలపై క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వారికి అవగాహన కల్పించి ప్రభుత్వ మోసాన్ని ఎండగట్టడానికి వారిని సన్నద్ధం చేస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మారుతిప్రసాద్, రాముురాయల్, సురేంద్రబాబు, రామునాయక్, సూరి, జ్యోతి, షబ్బీర్, సత్తార్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ తలారి సంజీవయ్యకు ఘన సన్మానం



సన్మానిస్తున్న దృశ్యం

**బ్రహ్మ సముద్రం.ఫిబ్రవరి.12. ప్రభాతవార్త**

మండల పరిధిలోని పాలవెంకటాపురం గ్రామము నందునూతన వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్, తాలూకా విభాగమధ్యక్షులు తలారి సంజీవయ్యను వేపలపర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువులతో పూలమాలలతో ఘన సన్మానించారు.అనంతరం కన్వీనర్ పాల బండ్ల. చంద్ర శేఖర్ రెడ్డిప్రసంగిస్తూ మండలం నందు ప్రతి ఒక్క కార్య కార్థనూ కలుపుకుని వై ఎస్ ఆర్ సి పి పార్టీకి ప్రజలకు నా శాయశక్తుల కృషిచేస్తానని తెలియ చేస్తూ నన్ను నమ్మి కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించి నరాష్ట్ర అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్యకి కృతజ్ఞత లు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండలం వేపలపర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ పై ఇంటి మంజునాథ్, ఎంపీటీసీ ఎస్ బుసప్ప, వైసిపి యువ నాయకులు వైఎస్ఆర్ శరణప్ప, జి. తిప్పారెడ్డి, యు. మహలింగ, కత్తాలి వెంకటేశులు, టెంపుల్ చైర్మన్ ఈశ్వరప్ప, వార్డ్ మెంబర్ రంగస్వామి, మాజీ డీలర్ సిద్దేశ, మాజీ వాలంటీర్ దేవదాసు, కే.యం. మంజునాథ, గోవిందయ్య దొడ్డి వెంకటేశులు, లక్ష్మీపుత్ర, చిన్న కులాయి లక్ష్మయ్య చేలిమేపల్లి మారెన్న, భైరాసముద్రం వన్నూరు స్వామి గోపాల్ పాల వెంకటాపురం సర్పంచ్ నాగభూషణం, మాముదూరు అయ్యన్న,పాల వెంకటాపురం ధనుంజయ ప్రసాదు నటరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మల్లేశ్వరస్వామి గ్రామోత్సవం

**- పెద్దసంఖ్యలో పాల్గొన్న శివ మాలధారులు**

**- భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం, భక్తులకు అన్నదానం**

**- గ్రామోత్సవంలో ప్రత్యేకాకర్షణగా వీరభద్రుడి నృత్యం**

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



గ్రామోత్సవంలో కళశాలతో ముందు నడుస్తున్న మహిళలు

ఉరవకొండ పట్టణంలో స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం మాఘమాసం పౌర్ణమి బుధవారం రాత్రి మల్లేశ్వరస్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రెండు రోజులుగా జరుతున్న ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కళ్యాణోత్సవం జరిగింది. రాత్రి శివ మాలదారుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో శోభాయమానంగా తీర్చిదిద్దిన భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల ఉత్సవమూర్తులను కొలువుదీర్చి మహిళలు కళశాలతో ముందు నడగా మేళతాళాలు డప్పు వాయిద్యాల నడుమ పట్టణ వీధుల్లో గ్రామోత్సవం వైభవంగా కొనసాగింది. గ్రామోత్సంలో వీరభద్రుడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామోత్సవంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన శివ మాలదారులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉదయం అర్చకులు అంపయ్యస్వామి బృందం మల్లేశ్వరస్వామి మూలవిరాట్‌కు రుద్రాభిషేకం, నవగ్రహ పూజలు నిర్వహించగా మధ్యాన్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది.



గ్రామోత్సంలో ప్రత్యేకాలంకరణలో భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఉత్సవమూర్తులు

## ఆ వైకాపా నాయకుడి కనుసైగల్లో జిల్లా ఐసిడిఎస్ కార్యాలయం

**- వేధింపులు తాళలేక సెలవుపై వెళ్ళిన మహిళా అధికారి**

**- తెదేపా పార్టీ ఇన్‌చార్జ్ వద్ద గొడవపడ్డ ఫలితం కరువు**

**పుట్టపర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం కాంట్రాక్టర్ అవతారమెత్తిన ఓ నాయకుడు ఐసిడిఎస్ జిల్లా కార్యాలయంను తన కనుసైగల్లో ఉంచుకొని కొంత మంది ఉన్నత స్థాయి ఉద్యోగుల సహకారంతో క్రింద స్థాయి ఉద్యోగులపై అజమాయిషి చలాయిస్తుండడంతో సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తూ సదరుఏజెన్సీ నిర్వాహకుడు అధికారులను తనగుప్పెట్లో పెట్టుకుని కిందిస్థాయి మహిళా ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. కేవలం తన భార్య పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యాలయాన్ని తనిఖీ చేసిందన్న ఒకే ఒక్క కారణంగా ఆ తనిఖీకి వెళ్ళిన ఓ అధికారినిపై సమాచార హక్కు చట్టం పేరుతో బెదిరింపులకు దిగడంతో సదరు అధికారిని ఆయన దెబ్బకు తాళలేక సెలవుపై వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. దీంతో ఆమె తనపై సదరు నాయకుడు కక్ష కట్టిన తీరును చెప్పికొని కన్నీటి పర్యంతం అయినట్లు తెలుస్తున్నది. సదరు కాంట్రాక్టర్ కు పిడి కార్యాలయంలో పలువురు ఉన్నతాధికారుల సహకారంతో కింది స్థాయి ఉద్యోగులపై పెత్తనం చలాయిస్తూ ఇబ్బందుల పాటు చేస్తున్నాడ్న విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా ఐసిడిఎస్ శాఖపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంకారణంగానే, కార్యాలయ ఉద్యోగులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని సదరు శాఖలో పనిచేసే ఉద్యోగులే బాహటంగా విమర్శిస్తుండడం గమనార్హం. గత వైకాపా ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఏజెన్సీలనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలల అయినప్పటికీ కొనసాగిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. అయితే కొన్ని ఏజెన్సీలు మార్చినప్పటికీ వారితో కుమ్మక్కై వైకాపా హయాంలోని ఏజెన్సీలుగా కొనసాగిన వారే ప్రస్తుతం అంగన్‌వాడీలకు పౌష్టికాహారాన్ని సరఫరా చేస్తున్నారని స్థానిక తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వద్ద ఆ పార్టీ నాయకులు గొడవపడ్డ ఫలితం కరువైనట్లు తెలిసింది. తెలుగుదేశంపార్టీలో కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకొని ఉండి ఉపాధి లేక కష్టాల్లో ఉన్న నాయకులు ఎంతో మంది ఉన్నారని, అలాంటి వారికి ఇలాంటి ఏజెన్సీలు ఇవ్వాలని వారు మాజీమంత్రితో మొరపెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఐసిడిఎస్ శాఖపై పట్టు ఉన్న ఉన్నతాధికారి లేకపోవడంతోనే గత ప్రభుత్వంలోని ఏజెన్సీ వారు అజమాయిస్తూ చేస్తూ, అదేసామాజిక వర్గానికి చెందిన కొంతమంది ఉద్యోగులు సంవత్సరాల తరబడి పాతుకుపోయి సదరు కార్యాలయంలో పెత్తనం చెలాయిస్తున్నారని ఆ శాఖ క్రింది స్థాయి ఉద్యోగులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఈ విషయమై పలుమార్లు పత్రికల్లో కథనాలు వెలువడినప్పటికీ వారి ఆర్థిక, రాజకీయ పలుకుబడి కారణంగా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఇల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఐసిడిఎస్ కార్యాలయంపై తగిన దృష్టి సారించి గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అందించే పౌష్టికాహారంలో నాణ్యతను పెంచి క్రింది స్థాయి ఉద్యోగులపై వేధింపులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ముళ్ళపొదల్లో దొరికిన శిశువు చికిత్స పొందుతూ మృతి

**బత్తలపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



చిన్నారి మృతదేహాన్ని పూడ్చిపెట్టిన దృశ్యం

ముళ్లపొదలో దొరికిన మగ శిశువు ఆర్డిటి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు పోలీసులు, ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. మండల కేంద్రంలోని మారుతి నగర్ లో ఉన్న బీసీ గురుకుల పాఠశాల సమీపంలో ముళ్లపొదలలో మగ శిశువు కవర్లో చుట్టి పడవేయడం తెలిసిందే. ఆ శిశువును సమీపంలోనే వ్యక్తులు గమనించి ఆర్డిటి ఆసుపత్రికి చేర్చగా వైద్యులు ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో ఉంచి చికిత్సలు అందించారు. అయితే శిశువును కవర్లో చుట్టి పడవేసిన సమయంలో శిశువు తలకు వెనకవైపు గాయమైనట్లు వైద్యులు గుర్తించారు. ఆ గాయానికి సైతం కుట్లు వేయగా బుధవారం ఉదయం మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఆ శిశువును ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శిశు జన్మకు కారణమైన వ్యక్తులు ఎవరనేది ఇంకా తెలియరాలేదు. పోస్టుమార్టం అనంతరం శిశు మృతదేహాన్ని పంచాయతీ కార్మికుల సహాయంతో పోలీసులు, ఐసిడిఎస్ అధికారులు స్మశాన వాటికలో పూడ్చిపెట్టారు.

## అంగరంగ వైభవంగా పట్టాభి రాముడి రథోత్సవం

### రథోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి భక్తులతో కలిసి తాడు లాగిన ఎమ్మెల్యే అమిలినేని.
### రథం ముందుకు కదిలే వరకు ఇబ్బందులు లేకుండా చూసుకున్న ఆలయ కమిటీ అధ్యక్షులు దేవినేని అవినాష్

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:
కళ్యాణదుర్గం పట్టణం కోటలో వెలిసిన అతి పురాతనమైన శ్రీ పట్టాభి సీతారామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు పట్టణ వాసులు, భక్తుల నడుమ రాముల వారి రథోత్సవం సకల సంప్రదాయాల నడుమ అంగరంగ వైభవంగా సాగింది. స్వామి వారిని రథంలోకి తీసుకువచ్చి తరువాత స్థానిక శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ అధ్యక్షులు దేవినేని అవినాష్, టీడీపీ నాయకులతో కలిసి పూజలు చేసి తాడులాగి స్వామి వారి రథాన్ని ముందుకు కదిలించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ప్రా రంభం నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుని రథో త్సవాన్ని ఇంతలా ఘనంగా జరిగేలా చేశారని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.



రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని



ప్రత్యేక అలంకరణలో ఉన్న పట్టాభి రాముడు

## అంగరంగవైభంగా బొలికొండ శ్రీరంగనాథస్వామి రథోత్సవం

### - హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త
మండలంలోని తొండపాడు గ్రామంలో శ్రీబొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం స్వామి వారి రథోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు గావించి అనంతరం రథాన్ని లాగారు. తెల్లవారుజామున జరిగిన కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాల ను సమర్పించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవాన్ని వేద పండితులు శాస్త్రోకంగా నిర్వహించారు. సాయంత్రం జరిగిని రథోత్సవానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. గోవింద నామస్మరణతో పరిసర ప్రాం తాలు మారుమ్రోగాయి. ప్రతి ఏడాది మాఘమాసంలో స్వామివారి ఉత్స వాలు ఘనంగా జరుగుతాయి. ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళ నాడు, తెలంగాణ రాష్ట్రాల నుండి పెద్దఎత్తున భక్తులు హాజరవుతారు. ఈ ఉత్సవాలు దాదాపు 14 రోజుల పాటు జరుగుతాయి. శుక్రవారం జరిగే వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్యనిర్వాణాధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు గావిం చారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ఆకర్షనీయంగా అలంకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్, సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజల రాకపోకలను పురస్కరించుకుని గుత్తి, తాడిపత్రి, గుంతకల్లు డిపోల నుండి ప్రత్యేక బస్సులను నడిపారు. దేవస్థానం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు, దుకాణాలు ప్రజలను అలరించాయి. ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజు స్వామివారిని వివిధ వాహనాలపై ఊరేగించారు. తెల్లవారుజామున జరిగిన కళ్యాణోత్సవానికి వేల సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయియి. తిరుణాలకు పందేరపు బండ్లతో భక్తులు పాల్గొన్నారు. భక్తులు గోవింద నామస్మరణతో రథాన్ని లాగుతూ ముందుకు సాగారు. భక్తులు తమ కోర్కెలు నెరవేరాలంటూ రథ చక్రాల కింద గుమ్మడికాయలు వేస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుమునుపు రంగనాథస్వామి, శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలను రథంపై వుంచి పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రంగనాథస్వామి రథోత్సవంలో భారీగా పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిక్కిరిసింది. తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన రంగుల రాట్నాలు, జెయింట్‌వీల్ ప్రజలను ఆకట్టుకున్నాయి.



శ్రీరంగనాథస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



ఎమ్మెల్యే జయరాం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఫ్లై ఓవర్ నిర్మాణంకు వినతి

డి.హిరేహాళ్, ఫిబ్రవంరి 12 ప్రభాతవార్త:
రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని డి.హిరేహాళ్ మీదుగా వెళుతున్న 150ఏ జాతీయ రహదారిపై డి.హిరేహాళ్ మండల కేంద్రంలో బ్రిడ్జి నిర్మాణ ంపై స్థానికులు అభ్యంతరం చెపుతున్న విషయాన్ని మరో వినతిపత్రంలో కార్యదర్శి ఉమా శంకర్ దృష్టికి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లాల ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారధి తీసుకెళ్ళారు. కర్ణాటక పరిధిలోని బళ్ళారి నుండి హిరియూరుకు వెళ్లే జాతీయ రహదారి మధ్యలో ఆంధ్ర పరిధిలోని డి.హిరేహాళ్ మీదుగా వెళుతుందని పేర్కొన్నారు. మండల కేంద్రాన్ని రెండుగా విభజించేలా బాక్స్ మోడల్ బ్రిడ్జి నిర్మించాలని అధికారులు డిజైన్ చేశారని ఎమ్మెల్యే కాలవ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్ళి వివరించారు.

దీంతో గ్రామం రెండుగా విడిపోతుందని ప్రజలు ఆందోళన గుర్తించి బాక్స్ బ్రిడ్జి బదులు ఫ్లైఓవర్ నిర్మించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ మేరకు డిజైన్‌లో మార్పు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పై రెండు వినతులపై కార్యదర్శి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే కాలవ చెప్పారు. బళ్ళారి-గుం డ్లపల్లి రోడ్డును ఏడాదిలోపు జాతీయ రహదారిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని కార్యదర్శి తెలిపినట్లు ఆయన తెలిపారు. 2026-27లో ఈ రహదారి విస్తర ణకు ప్రణాళిక రూపొ ందిస్తామని రవాణా కార్యదర్శి పేర్కొ నట్లు ఎమ్మెల్యే చెప్పారు. డి.హిరేహాళ్ వంతెన విషయంలో సాధ్యమైనంత త్వరగా సానుకూలంగా నిర్ణయం వెలు పడుతుందని కార్యదర్శి భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాలవ తెలిపారు. రెండు సమస్యలకు త్వరలో తప్పక పరిష్కారం లిస్తుందని ఎమ్మెల్యే కాలవ ఆశాభావం వ్యక్తం చేశారు.



ఉమాశంకర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీలు

## రీ సర్వే పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

### సంయుక్త కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

పామిడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త
రీ సర్వే పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సంయుక్త కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ హెచ్చరించారు. మండల పరిదిలోని కాళాపురంలో జరుగుతున్న రీ సర్వే పనులను బుధవారం సంయుక్త కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ పరిశీలించారు. గ్రామ ప్రజలు, రైతులకు అవగాహణ కల్పిస్తూ రీ సర్వేపై వారికి ఉన్నటువంటి సందేహాలను నివృత్తి చేయాలని, విధిగా రీ సర్వే చేస్తున్న పొలాల రైతులకు ముందస్తుగా సమాచారాన్ని అందించి వారి సమక్షంలోనే సర్వే పనులను నిర్వహించాలని తెలిపారు. గ్రామంలో రీ సర్వే నిర్వహించే బృందం ప్రతిరోజూ నిర్ణీత సమయంలో పనులను ప్రారంభించాలని, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్‌లు సమన్వయంతో పనిచేస్తూ రీ సర్వే నిర్వహించే సమయంలో గ్రామ సరిహద్దులు, బ్లాక్ సరిహద్దులు, ప్రభుత్వ స్థలాల సరిహద్దులను పక్కాగా నిర్ణయించాలని తెలియజేశారు. తహశీల్దార్లు ప్రతిరోజూ రీ సర్వే పనులపై సమీక్ష నిర్వహిస్తూ ఏవైనా సమస్యలు ఉన్నట్లైతే వాటిని ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసు కొచ్చి పరిష్కరించాలని సూచించారు. రీ సర్వే పనులను పూర్తి పారదర్శకంగా నిర్విహించాలని సంయుక్త కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో రీ సర్వే శాఖ సహాయ సంచాలకులు రూపుల నాయక్, తహశీల్దార్ శ్రీధరమూర్తి తదితరులు పాల్గొన్నారు.



.రీ సర్వే పనులను పరిశీలిస్తున్న సంయుక్త కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

## శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో మహా సుదర్శనహోమం

### - పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

గుంతకల్లు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త
మండలంలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీనారాయణస్వామి రాతి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా 5 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మహా సుదర్శనహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దంపతులతో పాటు సోదరులు కుటుంబసభ్యులతో పాటు హోమంలో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే 5,01,116 రూపాయల విరాళం అందచేశారు. ఆలయ నిర్వాహకులు తలారి పరశురాముడు దంపతులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ రథోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే దంపతులు



సుదర్శనహోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

## వైసిపిలో చేరిన ఎన్ఎస్‌యుఐ నగరాధ్యక్షులు నిశాంత్‌రెడ్డి

### - కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త
ఎన్ఎస్‌యుఐ నగరాధ్యక్షులు నిశాంత్‌రెడ్డి వై ఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యాలయంలో బుధవారం నిశాత్‌రెడ్డికి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ మంత్రి శైలజానాథ్ బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్‌సిపిలోకి నిశాంత్‌రెడ్డి చేరారు. సామాన్య కార్తకర్త నుంచి ఎన్ఎస్‌యుఐ నగరాధ్యక్షులుగా నిశాంత్‌రెడ్డి కొనసాగి జిల్లాలో విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారన్నారు. వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం ద్వారా వైసిపి బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని నిశాత్‌రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.



నిశాంత్‌రెడ్డికి కండువా కప్పుతున్న జిల్లా అధ్యక్షులు అలనంత

## పిఏబిఆర్ జలాశయం, ముద్దలాపురం వాటర్‌ప్లాంట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### - వేసవిలో తాగునీటి సమస్య రానివ్వం - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త
గత ప్రభుత్వంలో వేసవి వచ్చిందంటే తాగునీటి సమస్య కనిపించేదని కానీ ఈ సారి అలాంటి పరిస్థితి వుండదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. బుధవారం జిల్లాలోని పిఏబిఆర్ జలాశయంతో పాటు ముద్దలాపురం పంపుహౌస్‌లను ఆయన పరిశీలించారు. మున్సిపల్ కమీషనర్ బాలస్వామి, ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు రాధాకృష్ణ, నరసింహలతో కలిసి క్షేత్రస్థాలో వున్న లోటు పాట్లపై ఆరా తీశారు. పిఏబి ఆర్ జలాశయంలో నీరు ఎంత మేర వుంది, ముద్దలాపురం వాటర్‌ప్లాంట్‌లో ఏమైనా సమస్యలు వున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పైపులైన్, వాల్స్, మోటర్ల పనితీరును స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో నీటి సమస్యలు వుండేవని అందుకే తాము ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నగరానికి ప్రస్తుతం వున్న 61 ఎంఎల్‌డి ప్లాంట్‌తో పాటు అదనంగా మరో 16 ఎంఎల్‌డి వాటర్ ప్లాంట్ అందుబాటులోకి వచ్చిందని ఇక నుండి నగరంలో రెండు రోజులకు ఒకసారి వచ్చే కాలనీల్లో కూడా ప్రతి రోజు నీటి సరఫరా అవుతుందన్నారు. 770 హెచ్‌పి మోటర్ అందుబాటులో వుందని ప్రస్తుతం పిఏబిఆర్‌లో 3.5 టిఎంసిల నీరు వుందని నగరానికి 1 టిఎంసి నీరు సరిపోతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం జిల్లాపై ప్రత్యేక అభిమానం వుందని సాగు, తాగునీటి సమస్య ఎక్కడా లేకుండా ఆయన చర్యలు తీసుకుంటున్నారన్నారు. కొందరు మినరల్ వాటర్ పేరుతో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నీటి విక్రయాలు చేస్తున్నారని ఇలాంటి వారిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ బాలాంజనేయులు, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొనంకి గంగారామ్, మాజీ కార్పోరేటర్ సరిపూటి రమణ, పావురాల శేఖర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నాగభూష ణం, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికా రప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, తెలుగుయువత రాష్ట్ర అధికారప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకులు రాయల్ మధు, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, మహిళా నాయకురాలు చరిత, టిడిపి నాయకులు భక్తవత్సలంనాయుడు, దాడి మల్లికార్జున, మణికంఠబాబు, శ్రీనివాస్‌చౌదరి, వేలూరు మారుతి నాయుడు, జయరాంనాయక్, ఉప్పత ఆది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





జలాశయం, వాటర్ ప్లాంట్‌లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## అక్రమ నియామకాలను ప్రశ్నిస్తే బెదిరింపులు!

### అనంతపురం మెడికల్ కాలేజీలో అక్రమ నియామకాల పై విచారణ కోరిన వ్యక్తి పై బెదిరింపులకు పాల్పడుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు - గ్రీవెన్స్ లో జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన పి. మన్మోహన్‌రెడ్డి - సీఐటీయూ జాతీయ నాయకత్వానికి, జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదులు - సత్యం చెప్పినవాడి గొంతు నొక్కే యత్నమా? మన్మోహన్ రెడ్డి వ్యవహారంపై పెరుగుతున్న చర్చ"

అనంతపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో జరిగిన అక్రమ నియామకాలపై గొంతెత్తిన వ్యక్తి ఇప్పుడు తీవ్ర బెదిరిం పులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు పొందిన వారిపై విచారణ కోరుతూ పి. మన్మోహన్ రెడ్డి ఫిర్యాదు చేసిన విష యం తెలిసిందే. దీనికి ప్రతిగా, ఇప్పుడు ఆయన తీవ్ర బెదిరింపులకు గురయ్యారని తెలుస్తోంది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘా లు అయినా ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్, అనంతపురం మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ ఎంప్లాయీస్ యూనియన్ సంఘం నాయకులు, అక్రమ నియామకాలను ప్రశ్నిం చినందుకు తనను, తన కుటుంబాన్ని హాని చేస్తామని బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో, సోమవారం ఆయన జిల్లా ఎస్పీని కలిసి అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిన మన్మోహన్ రెడ్డి, బుధవారం విజయ వాడలో విచారణకు హాజరై తన వద్ద ఉన్న ఆధారాలను విచారణాధికారులకు అందజేశారని తెలిపారు. ఈ నెల 12న విచారణకు హాజరయ్యే సందర్భంలో, తనపై బెదిరింపులు మరింత తీవ్రంగా పెరిగాయని ఆయన పేర్కొన్నారు. నిజానికి, అక్రమ నియామకాలను బహిర్గతం చేయడానికి ఆయన చేసిన ప్రయత్నం వల్ల ఆయనపై మరింత ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని స్థానికంగా చర్చ కొనసాగుతోంది. ఇవే కాకుండా, సీఐటీయూ జాతీయ నాయ కత్వానికి కూడా ఆయన ఫిర్యాదులు పంపినట్లు తెలిపారు. ఇందులో, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం సీఐటీయూ అనుబంధంలో ఉన్న అనంతపురం మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ ఎంప్లాయీస్ యూనియన్‌పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టాలని కోరారు. ఈ యూనియన్‌కు సీఐటీయూ అను బంధం ఉందా లేదా అనేది స్పష్టంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జె.ఎం. స్వప్న సీఐటీయూ రాష్ట్ర స్థాయి నాయకురాలా కాదా అనే అంశాన్ని పరిశీలించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నడుపుతున్న చట్టవిరుద్ధ కార్యకలాపాలను అడ్డుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే ఇటీవల వెలుగులోకి వచ్చిన అక్రమ వసూళ్ల కలకలంలో మరో యూనియన్ కూడా జీతం పెంపు కోసం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నుంచి డబ్బు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఈ అసోసియేషన్ నాయకులకు డబ్బు ఇచ్చిన వారు తమ సొమ్మును తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్న అక్రమ నియామక వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకు వచ్చాయి. కార్మిక సంఘాల పేరుతో అక్రమ నియామకాలను సమర్థించడంతో పాటు, అవినీతిని ప్రశ్నించే వారిని బెదిరించడం ఆందోళనకరమైన విషయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ అంశం ప్రస్తుతం జిల్లా ఎస్పీ దృష్టికి వెళ్లినప్పటికీ, దీనిపై రాష్ట్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉంది. అక్రమ నియామకాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

## కుక్కల నియంత్రణ పేరుతో జరిగిన అవినీతిపై చర్యలు తప్పవు

### - 17వ డివిజన్‌లో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త
అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో కుక్కల పేరుతో 45 లక్షల రూపాయల అవినీతి జరిగిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఖచ్చితంగా దీనిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బుధవారం 17వ డివిజన్‌లో ఆయన మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలో వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వాటిని పరిష్కరిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఇక్కడ కనీసం చిన్న పని కూడా చేయకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారన్నా రు. కూటమి ప్రభుత్వం వచ్చాక 25 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసినట్లు వివరిం చారు. నాలుగు పంచాయతీల పరిధిలో అరున్నర కోట్లతో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మరోవైపు జాతీయ రహదారి పను లు సరిగా చేయలేదని ఎక్కడ చూసినా వంకర టింకర రోడ్లు కనిపిస్తున్నాయన్నారు. క్లాక్ టవర్ వద్ద కూడా రోడ్డు సమస్య వుందని దానికి త్వర లోనే పరిష్కారం చూపిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మణికంఠ బాబు, సికిం దర్, పోట్ల వేణు, నాగేశం నాయుడు, నాగరాజు, హరిప్రసాద్, సాయి ఈశ్వరి, మాజీ కార్పోరేటరులన సరిపూటి రమణ, రాజారావు, పలు కార్పోరే షన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మైనార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికారప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి నాయకులు గోపాల్‌గౌడ్, ముస్తాక్, ఎన్‌బికె శ్రీధర్, తాటి మధు, ఇస్మాయిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త
తాడిపత్రి మండలం గంగా దేవిపల్లి, ఇగుడూరు. పులి పొద్దుటూరు గ్రామా ల్లో బుధ వారం నిర్వహించిన గ్రామస భల్లో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లోని సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్య లను సత్వరమే పరిష్కరిం చాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## స్వామిత్ర సర్వే స్టేటస్‌పై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించిన డిసిఓ నాగరాజునాయుడు

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా కేంద్రం లోని పంచాయతీ కార్యాల యంలో సర్వే స్టేటస్‌పై జిల్లా పంచాయతీ అధికారి టి.నాగ రాజునాయుడు పలు విషయాలు వెల్లడించారు. బుధవారం జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో ఆయ న ప్రభాతవార్తకు పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తి మండలంలో జరగనున్న సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షించడం జరిగి ందన్నా రు. ఆత్మకూరు మండలం తోపుదుర్తి, సనప గ్రామంలో గ్రామ - వార్డు సచివాయాలను సందర్శించి స్వమిత్ర సర్వే స్టేటస్ పరిశీలించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కార్యదర్శిని ఆదేశించామన్నారు. అలాగే బయోమెట్రిక్ హాజరు గురించి తనిఖీ చేశామన్నారు. సనప గ్రామ పంచాయతీలోని ఎస్‌డబ్ల్యు పిసి షెడ్‌ను సందర్శించి వర్మీకంపోస్టు తయారీకి ఏర్పాటు చేసిన వైనాన్ని పరిశీలించామన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకుని రావడం, ప్రతి గురువారం ఆ ఎరువును విక్రయిం చడం, క్లాప్ మిత్ర వేతనాలు గురించి అంశాలపై ఇఒఆర్ డి, పంచాయతీ సెక్రటరీలకు పలు సూచనలు ఇవ్వడం జరిగింద న్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకారం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాలను జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు ఆచరించాలని ఆయన తెలియచేశారు.

## అహుడ లేఅవుట్ల అభివృద్ధికి వేగంగా అడుగులు

### అనంతపురం, కోడూరు, ధర్మవరం లే అవుట్లపై సమీక్షించిన అహుడా చైర్మన్ టి సి వరుణ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 11 ప్రభాతవా ర్తఅహుడా లేఔట్లు వేగంగా అభివృద్ధి చేయాలని అహుడా చైర్మన్ టి సి వరుణ్ జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారా యణ శర్మలు అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం అహుడ కార్యా లయంలో చైర్మన్ టీసీ వరుణ్ అధ్యక్ష తన వివిధ విభాగాల అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అహుడ వైస్ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అహుడ లేఅవుట్ల అభివృద్ధికి చేపట్టాల్సిన పలు కార్యక్రమాల గురించి పబ్లిక్ హెల్త్, అహుడ ప్లానింగ్ అధికారులతో చర్చించారు. ముఖ్యంగా అనంతపురం, కోడూరు ధర్మవరం లే అవుట్ల అభివృద్ధి విషయం గురించి చైర్మన్ టి సి వరుణ్ పలు సూచనలు చేశారు. అత్యంత వేగంగా ఆహ్లాదకర వాతావరణంలో అత్యా ధునిక వసతుల కల్పనతో లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పిం చాలని ఆదేశించారు. అహుడ లే అవుట్‌లలో ప్లాట్లు కొన్న ప్రతి ఒక్కరికి భద్రతతో పాటు మెరుగై న వసతులు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్ర మంలో కార్యదర్శి గౌరీ శంకర్రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుష్యంత్, ప్లానింగ్ ఆఫీసర్ ఎండి ఇషాక్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు రేవంత్ కుమార్ రెడ్డి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.